## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386    85220 22029

Land Line No : 08517 224194



RNI Rgd NO : 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక






కర్నూలు సంపుటి : 04 సంచిక : 28 | ఆదివారం 12-05-2024 | పేజీలు :04 వెల:రూ.2.00


# పాకిస్థాన్ కు అణు బాంబు నిర్వహణ కూడా కష్టమే: మోడీ

భువనేశ్వర్: జూన్ 4 తర్వాత కాంగ్రెస్ కు ప్రతిపక్షానికి కావలసినంత సంఖ్యా బలం కూడా ఉండకుండా 50 స్థానాల కంటే తక్కువ బలమే ఉండగలదని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఒడిశాలోని కంధమల్ లోక్ సభ నియోజకవర్గంలో నిర్వహించన ర్యాలీలో ఆయన నేడు ప్రసంగించారు. ఎన్డిఏ 400కు పైగా సీట్లను గెలువబోతోందని, బిజెపి ఇదివరకటి తన రికార్డులను కూడా అధిగమించగలదని అన్నారు. "నా మాటను రికారు&ధగా ఉంచుకోండి" అని మోడీ అన్నారు."షెహజాదా రాహుల్ గాంధీ ప్రతి రోజు ఏదో ఓ ప్రకటన చేస్తూనే ఉన్నారు. ప్రతిపక్షానికి కావలసినంత సంఖ్యా బలం కూడా కాంగ్రెస్ కు ఇవ్వకూడదని దేశం నిర్ణయించుకున్నది. కాంగ్రెస్ కు 50 కంటే తక్కువ సీట్లే వస్తాయి. అది మీరు జూన్ 4న చూస్తారు" అని మోడీ తెలిపారు.కాన్పూర్ ర్యాలీలో రాహుల్ గాంధీ "జూన్ 4 తర్వాత మోడీ ప్రధానిగా ఉండబోరు" అన్న మరునాడే మోడీ పై విధంగా అన్నారు. అటల్ బీహారీ వాజ్ పేయి ప్రధానిగా ఉన్నప్పుడు భారత్ పొక్రాన్ లో న్యూక్లియర్ టెస్ట్ చేసింది. ప్రపంచంలోని భారతీయులంతా దీనికి గర్వించారు. పాకిస్థాన్ అణు శక్తికి కాంగ్రెస్ భయపడుతోంది. వారి మైండ్ సెట్ అలాంటిది. "నేడు పాకిస్థాన్ తన అణు బాంబును నిర్వహించడం కూడా కష్టమైపోయింది. దానిని వారిప్పుడు ఎవరికైనా అమ్మేయాలని అనుకుంటన్నారు. అయితే అది అంత నాణ్యమైనదేమి కాదని ప్రజలకు తెలుసు. అందుకే అది అమ్ముడవ్వడం లేదు" అని ప్రధాని చెప్పుకొచ్చారు.కాంగ్రెస్ విధానాల వల్లే జమ్మూకశ్మీర్ 60 ఏళ్లుగా ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటూ వస్తోందన్నారు. ఒడిశా ప్రభుత్వం పై కూడా ప్రధాని విమర్శలు గుప్పించారు. పూరీ జగన్నాథ్ మందిరం తాలూకు 'రత్న భండార్' తాళంచెవులు కనిపించకుండా పోయాయని అన్నారు. రత్న భండార్ లో ఉన్న ఆభరణాల రికార్డులను మెయిన్ టైన్ చేయాలని జగన్నాథ్ మందిర చట్టం చెబుతోందని మోడీ వివరించారు. రత్న భండార్ తాలూకు ఆభరణాల అధికారిక రికార్డులు లేవు. ఆ భండాగారం తాళంచెవులు పోయి ఆరు సంవత్సరాలు అవుతున్నాయి" అని మోడీ వివరించారు.



# రాజ్యాంగాన్ని మార్చడమే బిజెపి లక్ష్యం

రిజర్వేషన్లు తొలగించడమే కర్తవ్యం

బిజెపి వస్తే మళ్లీ నిరంకుశ విధానాలు

హిందూ-ముస్లింలు కొట్టాడుంటే ఆనందించే పార్టీ

పటాన్చెరు ప్రచారంలో సిఎం రేవంత్ విమర్శలు

నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు





హైదరాబాద్,మే11:దేశం సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలనే లక్ష్యంతో భాజపా ఈ ఎన్నికల్లో ముందుకెళ్తోందని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. రిజర్వేషన్ల రద్దు ప్రాతిపదికన ఎన్నికలు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. పటాన్‌చెరులో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. లక్ష మెజారిటీతో మధును గెలిపించాలని కోరారు. బిజెపికి పిచ్చిపట్టిందని,హిందూ ముస్లింలు పొడుకుని రక్తం పారిస్తే తద్వారా ఆ పార్టీ సీట్లను గెలుచుకోచూస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెదక్ ప్రాంతంలో మౌలిక వసతులు సరిగా లేవని, ఈ ప్రాంతానికి గోదావరి నీళ్లు రావాలన్నా, మెట్రో రైలు రావాలన్నా, మాదిగల వర్గీకరణ జరగాలన్న, ముదిరాజ్ కులస్తులను బిసి-డి గ్రూప్ నుంచి బిసి-ఏ గ్రూపులోకి మారాలన్న కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించాలన్నారు. మతాలు, కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టాలని భాజపా యత్నిస్తోందని రేవంత్ ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలుంటేనే పెట్టుబడులు వస్తాయని, యువతకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పని చేస్తోందన్నారు. భారాస హయాంలో పటాన్‌చెరు ప్రాంతంలో అభివృద్ధి జరగలేదన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ ఫ్రంట్‌కు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు.బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మార్చేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. పటాన్ చెరు ఒక మినీ ఇండియా అని అన్నారు. అన్ని కులాలు,మతాలకు అతీతంగా దేశానికే ఉత్పత్తిని అందిస్తోంది పారిశ్రామిక వాడ. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మిషన్ భగీరథ నీళ్లు కూడా రాలేదన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రామిరెడ్డి వేలాద మంది రైతులను మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లో నిండా ముంచిన దుర్మార్గుడని మండిపడ్డారు. ఎమ్మెల్సీగా ఉంటూనే కేసీఆర్ మళ్లీ ఎంపీగా కొట్లాడటం విడ్డూరమన్నారు. వందల కోట్ల రూపాయలు కేసీఆర్‌కు, హరీశ్ కు ఇచ్చి పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. బీజేపీ తెలంగాణకు ఇచ్చిందేమీ లేదన్నారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, వరంగల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ..ఇవేవీ తెలంగాణకు ఇవ్వలేదన్నారు. గాడిద గుడ్డు ఇచ్చిన బీజేపీకి ఎందుకు ఓటెయ్యాలని ప్రశ్నించారు. బీజేపీ హిందూ,ముస్లీం ఒట్లను చీల్చి రక్తంలో ఓట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయన్నారు. మెదక్ అభివృద్ధి జరగాలంటే పెట్టుబడులు రావాలన్నారు. నీలం మధును మెదక్ నుంచి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. బడుగు బలహీన వర్గాల గొంతుకును పార్లమెంట్ కు పంపించాలని పిలుపు నిచ్చారు.

## కెసిఆర్ మాదిరిగానే రేవంత్ ప్రమాదకారి: కిషన్ రెడ్డి

హైదరాబాద్: బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ మాదిరిగానే సిఎం రేవంత్ రెడ్డి ప్రమాదకారి అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. అధికారం కోసం కెసిఆర్, రేవంత్ రెడ్డి ఎంతకైనా తెగిస్తారని, అబద్దాలు ఆడడంలో ఇద్దరు నాయకులు ఆరితేరారని ధ్వజమెత్తారు. నాంపల్లి జరిగిన బిజెపి సమావేశంలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలను ఇంటి పేరుగా మార్చుకుందని, అబద్ధాలతో కాంగ్రెస్ 70 ఏళ్లుగా రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. సర్జికల్ స్ట్రైక్స్ గురించి వాస్తవాలు అడిగే స్థాయికి దిగజారారని, భద్రతా బలగాలపై కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ నమ్మకం లేదని, భద్రతా బలగాలను కాంగ్రెస్ నాయకులు అవమాన పరిచారన్నారు. పాకిస్థాన్ వద్ద అణుబాంబులు ఉన్నందున అణిగిమణిగి ఉండాలని కాంగ్రెస్ చెబుతుందని, పాకిస్థాన్ కు అణిగిమణిగి ఉండే అలవాటు కాంగ్రెస్ కు ఉందని కిషన్ రెడ్డి చురకలంటించారు. పాక్ దాడులను భారత్ పూర్తిగా నిలువరించిందని, పాక్ తోకను పూర్తిగా కత్తిరించిడంతో దాని నడ్డివిరిగిందని, కాంగ్రెస్ అసమర్థత వల్ల పాక్ కు అడ్డుకట్ట వేయలేకపోతున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.




## ప్రజల మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నం: ప్రియాంక

దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నిస్తుందని ప్రియాంకగాంధీ అన్నారు. గడిచిన పదేళ్లలో మోదీ సర్కార్ బడా వ్యాపారుల కోసం మాత్రమే పనిచేసిందన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం మోదీ ప్రభుత్వం ఏనాడు పనిచేయలేదని విమర్శించారు.మోదీ తన మిత్రులకోసం రూ.16 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారని.. పేదలకు మాత్రం మోదీ సర్కార్ చేసిందేమీ లేదన్నారు. వాస్తవాలు తెలియకుండా మీడియాను మేనేజ్ చేస్తున్నారని ఫైరయ్యారు. గత ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని ప్రియాంకగాంధీ అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తుందని.. బిజెపి కుట్రను అడ్డుకోవాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలని ప్రియాంక గాంధీ చెప్పారు.



## హైదరాబాద్ ప్రగతిని గమనించి 'పవర్ ఐలాండ్'ను చేసిన : కేసీఆర్




హైదరాబాద్: హైదరాబాద్ ప్రగతిని గమనించి 'పవర్ ఐలాండ్'గా తీర్చిదిద్దానని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. ఎన్నో సమీక్షలు చేసి, అద్భుతమైన టెక్నోక్రాట్‌లను పెట్టి, విద్యుత్ వ్యవస్థను బ్రహ్మాండంగా నడిపించామని చెప్పారు. అందుకే మంచి ఫలితాలు వచ్చాయని, అద్భుతంగా విద్యుత్ సరఫరా జరిగిందని చెప్పారు. ఇప్పుడు హైదరాబాద్‌లో చిన్న వర్షం పడితే గంటల కొద్దీ కరెంటు పోయే దుస్థితి వచ్చిందని విమర్శించారు. మేం అద్భుతంగా నడిపిన కరెంటు వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నడపలేకపోతున్నదని ప్రశ్నించారు.'అప్పుడు మేం అన్ని సమీక్షల తర్వాత అద్భుతమైన టెక్నోక్రాట్‌లను పెట్టి విద్యుత్ వ్యవస్థను బ్రహ్మాండంగా నడిపినం. అందుకే మంచి ఫలితాలు వచ్చినయ్. అద్భుతమైన కరెంటు సరఫరా జరిగింది. ఇప్పుడు హైదరాబాద్‌లో చిన్న వర్షం పడితే ఐదు గంటలు, ఆరు గంటలు, 10 గంటలు కూడా కరెంటు పోయిన ఏరియాలు కూడా ఉన్నయ్. చందానగర్‌లో 24 గంటలు కరెంటు పోతే వాళ్లు సబ్‌స్టేషన్ మీద దాడిచేసే పరిస్థితి వచ్చింది' అని కేసీఆర్ చెప్పారు.'దురుదృష్టం ఏందంటే హైదరాబాద్ ప్రగతి, బ్రాండ్ ఇమేజ్, పెట్టుబడులు తరలివస్తున్న తీరు తెన్నులను గమనించి నగరాన్ని పవర్ ఐలాండ్‌గా చేసిన. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రం నేషనల్ గ్రిడ్‌లో లేకుండే. సదరన్ గ్రిడ్‌లో ఉండె. నేను చాలా కష్టపడి వార్దా-డిచ్‌పల్లిగానీ, వరంగల్-వరోరా లైన్‌నుగానీ స్పీడప్ చేయడం, అంగుల్-వలాన లైన్ కలిపించడం చేసిన. అన్ని జనరేటింగ్ స్టేషన్‌లకు హైదరాబాద్‌ను లింక్ చేసిన. ఏదన్నా ఒక లైన్ ఫెయిలైనా ఇంకో లైన్ నుంచి హైదరాబాద్‌కు కరెంటు వచ్చే ఏర్పాటు చేసిన. అంటే న్యూయార్క్‌లో పవర్‌పోతది, లండన్‌లో పవర్ పోతదిగానీ హైదరాబాద్‌లో కరెంటు పోదు అనే స్థాయికి హైదరాబాద్‌ను చేర్చినం' అని కేసీఆర్ అన్నారు.'దురదృష్టం ఏందంటే ఇప్పుడు హైదరాబాద్‌లో కూడా ప్రజలు మళ్లీ జనరేటర్‌ల మీద ఆధారపడాల్సిన దుస్థితి వచ్చింది. మళ్లీ ఇన్వర్టర్‌లు కొనుగోలు చేయక తప్పని పరిస్థితులు వచ్చినయ్. ఇది చాలా బాధాకర విషయం. ఇట్లాంటి దుస్థితి వస్తదని నేను అనుకోలే. హైదరాబాద్ సిటీ ఇమేజ్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటిది. దీన్నే దెబ్బతీసే స్థాయికి ప్రభుత్వం పోయింది. గ్రామాల్లో కరెంటు లేక లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయినయ్. ఎన్నో మోటార్లు కాలిపోయినయ్. మూలకుపడ్డ మోటార్ వైండింగ్ మిషన్లన్నీ మళ్లీ పునరుత్తేజం పొందినయ్. ఏదో ఒక జిల్లాలో కాదు. అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉంది. వీళ్ల అసమర్థత, అతి ప్రవర్తనతో ఉన్న ఆధికారులను ఏకపక్షంగా తీసేశారు. మొత్తం ఐఏఎస్‌ల నిలయం చేశారు.

## ప్రధాని నరేంద్ర మోదీ ముఖంలో భయం

ఓటమి భయంలో బిజెపి నేతలు

మీడియా సమావేశంలో మంత్రి పొన్నం

కరీంనగర్,మే11): ఎన్నికల వేళ ప్రధాని నరేంద్ర మోదీ ముఖంలో భయం కనిపిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఓటమి భయంలో బిజెపి నేతలు ఉన్నారని అన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులతో కలిసి కరీంనగర్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. అర్బన్ టెర్రరిజంపై ప్రధాని వ్యాఖ్యలు సరికాదన్నారు. విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ పార్టీ పని చేస్తోందన్నారు. దేశంలో కాంగ్రెస్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని చెప్పారు.

## పోరాడే వ్యక్తులే పార్లమెంటుకు వెళ్లాలి: కేటీఆర్

కరీంనగర్: పదేండ్ల నిజం కేసీఆర్ పాలన, పదేండ్ల విషం బీజేపీ పాలన.. 150 రోజుల అబద్ధం రేవంత్ రెడ్డి పాలన మధ్య పోటీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గత పదేండ్లలో బీజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో బండి సంజయ్ గల్లీలో, ఢిల్లీలో ఎక్కడైనా కనిపించారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ కేంద్ర నిధులు తీసుకొచ్చారా అని నిలదీశారు. ప్రజల తరపున పార్లమెంటులో గళం విప్పిన నాయకుడు వినోద్ కుమార్ అని చెప్పారు. బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా హుజూరాబాద్‌లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. అమిత్‌షా చెప్పులు మోయడం తప్ప సంజయ్ ఒక్కపనైనా చేశారా అని ఎద్దేవా చేశారు. కేంద్ర నిధులు రాబట్టే సత్తా వినోద్‌కు ఉందని తెలిపారు.కేసీఆర్ పాలన ఎలా ఉంది.. కాంగ్రెస్ పాలన ఎలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. ప్రలోభాలకు ప్రజలు లొంగవద్దని కోరారు. ఆరు గ్యారంటీల హామీ నెరవేర్చారా అని ప్రశ్నించారు. రూ.500 బోనస్ ఇస్తామన్న రేవంత్ హామీ ఏమైందని నిలదీశారు. రూ.2 లక్షల రుణమాఫీ అయ్యిందా.. తులం బంగారం వచ్చిందా అని అడిగారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాటం చేయాలని, అలా పోరాడే వ్యక్తులే పార్లమెంటుకు వెళ్లాలని చెప్పారు.పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు ఉంటేనే తెలంగాణకు రక్ష అని వినోద్ కుమార్ అన్నారు. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. మోదీతో కలిసి చంద్రబాబు, రేవంత్‌రెడ్డిలు హైదరాబాద్‌పై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దక్షిణ కాశీ వేములవాడ ఆలయ అభివృద్ధికి మోదీ ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. తెలంగాణ సమస్యంలపై కేంద్రంతో మాట్లాడని ఎంపీ బండి సంజయ్ అవసరమా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు.



# శ్రీ ప్రస్థానం

## సంపాదకీయం

# చార్ సౌ... సాధ్యమేనా

లోక్‌సభ ఎన్నికల్లో మూడోసారి గెలిచి సత్తా చాటాలని భారతీయ జనతా పార్టీ ఆరాటపడుతోంది. 2024 ఎన్నికల్లో 400 సీట్లు గెలిచేందుకు బీజేపీ ఇప్పటికే రూట్‌మ్యాప్‌ను ప్రకటించింది. కొత్త పొత్తులు, విపక్ష నేతలను పార్టీలను చేర్చుకోవటంతో బాటు 2019లో ఓడిన స్థానాల మీద ప్రత్యేక దృష్టి పెట్టింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ బరిలో నిలిచే సీట్లు 450. మోదీ చెబుతున్నట్లు బీజేపీ 370 గెలవాలంటే పోటీచేసే మొత్తం సీట్లలో ఏకంగా 82 శాతం సీట్లు గెలవాల్సి ఉంది. ఇప్పటి వరకు బీజేపీ చరిత్రలో ఆ పార్టీ 2019లో 70 శాతం సీట్లలో గెలిచింది. ఆ ఎన్నికల్లో 436 సీట్లకు పోటీ చేసి 303 సీట్లను బీజేపీ గెలుచుకోగలిగింది. పై సమీకరణాల నేపథ్యంలో బీజేపీ, దాని మిత్ర పక్షాలు కనీసం గతంలో గెలుచుకున్న సీట్లలో 60 నుంచి 70 సీట్లు కోల్పోయే పరిస్థితి నెలకొన్న నేపథ్యంలోనే బీజేపీ రెండు మెట్లు దిగి ఏపీ, ఒడిసా వంటి రాష్ట్రాల్లో పొత్తుకు సిద్ధపడింది. 2019 ఎన్నికల్లో గెలుచుకున్న303కు అదనంగా మరో 97 స్థానాలు గెలిచి, 1984లో ఇందిరాగాంధీ మరణం తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన 49% ఓట్లు, 404 సీట్ల రికార్డును తిరగరాయాలని పనిచేస్తోంది. దీనికోసం 'అబ్ కీ బార్.. చార్ సౌ కీ పార్' అనే ఆకర్షణీయమైన నినాదాన్నీ ఆ పార్టీ ప్రచారం చేస్తోంది. ప్రపంచపు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశపు కీలక రాజకీయ పక్షంగా బీజేపీ ఆకాంక్ష మెచ్చుకోదగినదే అయినా క్షేత్రస్థాయి వాతావరణం మాత్రం అదంత సులభం కాదనే సందేశాలు పంపుతోంది. బీజేపీకి ఆయువుపట్టుగా ఉన్న రాష్ట్రాలో ఉత్తరప్రదేశ్ మొదటిది. ఇక్కడి 80 లోక్‌సభ సీట్లలో 2019లో ఆ పార్టీ 62 సీట్లు గెలిచింది. నాడు ఆ మిగిలిన స్థానాల్లో బీఎస్పీ 10, ఎస్పీ 5, ఇతరులు 3 స్థానాలు గెలుచుకున్నాయి. అయితే, 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 41.29 శాతం ఓట్లకే పరిమితమైంది. యూపీలో మోదీ, యోగి చరిష్మా, అయోధ్య అంశాలు బీజేపీకి కలిసొచ్చే మాట నిజమే అయినా, ఈసారి అక్కడ సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీ పొత్తుకు సిద్ధమయ్యాయి. మొత్తం 80 సీట్లలో 62 స్థానాల్లో ఎస్పీ, 17 సీట్లలో కాంగ్రెస్, 1 స్థానంలో ఆప్ పార్టీలు పోటీ చేయనున్నాయి. ఇక్కడ మాయావతి ఒంటరిగా పోటీచేయటం వల్ల 2019లో బీజేపీ సాధించిన 62 సీట్లలో కనీసం 15 సీట్లలో కోత పడే ప్రమాదం ఉంది. ఇక బీహార్ విషయానికి వస్తే.. అక్కడున్న మొత్తం 40 సీట్లలో 2019లో బీజేపీ 17, దాని నాటి మిత్రపక్షం జేడీయూ 16, లోక్‌జనశక్తి పార్టీ 6 సీట్లు సాధించాయి. అయితే, ఆ తర్వాత నితీష్ కుమార్ లాలూయాదవ్ ఆర్జేడీతో చేతులు కలిపి అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గి సీఎంగా బాధ్యతలు చేపట్టి, తాజాగా తిరిగి ఎన్డీయేలో చేరారు. ఈ గోడదూకుడు వ్యవహారం నితీష్‌తో బాటు బీజేపీకి కూడా చెడ్డపేరు తీసుకొచ్చింది. దీనికి తోడు కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాలతో పొత్తు పెట్టుకోవటంతో అక్కడ ఈసారి ఎన్డీయే సీట్లు సగానికి కోతపడనున్నాయని సర్వేలు చెబుతున్నాయి. ఆ పక్కనే ఉన్న జార్ఖండ్‌లో 14 సీట్లు ఉండగా, 2019లో బీజేపీకి 11, దాని మిత్రపక్షమైన ఏజేఎస్‌యు ఒక స్థానంలో గెలిచింది. 2024లో కాంగ్రెస్ 7, జేఎంఎం 5, వామపక్షాలు 2 స్థానాల్లో ఇక్కడ బరిలో దిగనున్నాయి. హేమంత్ సోరెన్ రాజీనామా తర్వాతి పరిణామాలు ఇక్కడ కాంగ్రెస్– జేఎంఎం కూటమి వల్ల బీజేపీ ఆరు సీట్లకి మించి గెలవటం కష్టమనే అభిప్రాయం ఉంది. మహారాష్ట్రలోని 48 సీట్లలో 2019లో బీజేపీ 23, శివసేన 18 స్థానాలు గెలవగా, కాంగ్రెస్, ఎంఐఎం చెరొకస్థానం, ఎన్సీపీ 4 సీట్లు గెలిచింది. కానీ, అసెంబ్లీ ఎన్నికల తర్వాత శివసేన.. కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయటం, అది శివసేన చీలికతో ప్రభుత్వం పడిపోవటం జరిగింది. ఈసారి శివసేన (ఉద్ధవ్) 19, కాంగ్రెస్16, శరద్‌పవార్‌ఎన్సీపీ 9 స్థానాల్లో పొత్తుమీద పోటీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ కూటమి అవకాశాలు గతంలో కంటే మెరుగుపడ్డాయని సమాచారం. ఇక ఒడిసాలో 21 సీట్లుండగా బీజేపీ–బీజేడీ పొత్తు కుదుర్చుకున్నాయి. ఇక్కడ బీజేపీ 8, బీజేడీ 13 సీట్లలో పోటీచేస్తున్నాయి కనుక ఇది బీజేపీకి విన్ విన్ డీల్ లాంటిది. ఇక పశ్చిమబెంగాల్‌లోని 42 సీట్లలో 2019లో బీజేపీ 18 సీట్లు గెలిచింది. ఈసారి మమత ఒంటరి పోరుకు సిద్ధం కావటంతో కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి బరిలో దిగనుంది. ఇక్కడ బీజేపీ బలం గతంలో కంటే తగ్గే అవకాశం ఉండటం ఇండియా కూటమికి కలిసొచ్చే అంశం కావచ్చు. ఇటీవలి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో బీజేపీ అధికారంలోకి వచ్చిన మాట నిజమే అయినా కాంగ్రెస్, బీజేపీల మధ్య ఓట్ల శాతం తక్కువే. ఈ మూడు రాష్ట్రాల్లోని 65 సీట్లలో 2019లో బీజేపీ 61 స్థానాల్లో గెలిచింది. 2024 ఎన్నికల్లో బీజేపీ ఈ మూడు రాష్ట్రాల్లో 40 సీట్లకు మించి సాధించే అవకాశం లేదని సర్వేలు చెబుతున్నాయి. ఇక.. గుజరాత్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలోని 52 లోక్‌సభ సీట్లుండగా, 2019లో వీటిన్నింటిలోనూ బీజేపీయే గెలిచింది. కానీ, ప్రస్తుతం హిమాచల్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉండటం, ఢిల్లీ, గుజరాత్‌లో కాంగ్రెస్– ఆప్‌తో పొత్తు, హర్యానాలో వీస్తున్న కాంగ్రెస్ సానుకూల పవనాల వల్ల ఈ 5 రాష్ట్రాల్లో బీజేపీ గతంలో కంటే 12 సీట్లు కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఇక దక్షిణాదిన గల తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలలో మొత్తం 128 సీట్లుండగా, 2019లో బీజేపీ కర్ణాటకలో 25, తెలంగాణలో 4 సీట్లు గెలిచింది. ఈసారి కర్ణాటకలో కాంగ్రెస్ హవా కారణంగా పది స్థానాలకు, తెలంగాణలో 4 సీట్లకే పరిమితం కానుందని సర్వేలు చెబుతున్నాయి. అయితే.. ఏపీలో జనసేన– టీడీపీ పొత్తులో 6 సీట్లు పొందినా అందులో గెలిచేది సగమే. గెలిచే సీట్లు 18 లోపే ఉండవచ్చు. తమిళనాడు, కేరళలో అది సీట్లు పొందే పరిస్థితి లేదు. మరోవైపు పంజాబ్‌లోని 13, జమ్మూ కాశ్మీర్‌లోని 6, గోవాలోని 2 .. మొత్తం 21 సీట్లలో 2019లో బీజేపీ 6, కాంగ్రెస్ 9, అకాలీదళ్ 2, నేషనల్ కాన్ఫరెన్స్ 3, ఆప్ ఒక సీటు గెలుచుకున్నాయి. ఈసారి ఇక్కడ బీజేపీకి ఒకటో రెండో పోవటం తప్ప లాభం వచ్చే అవకాశం కనిపించటం లేదు. ఈశాన్య భారతంలోని అస్సాంలో 14, మిగిలిన ఆరు రాష్ట్రాల్లోని 11 స్థానాల్లో 2019లో వీటిలో 15 సీట్లు బీజేపీ గెలవగా, 5 సీట్లు దాని మిత్రపక్షాలు గెలిచాయి.

# సైబర్ బాధితుల్లో అక్షరాస్యులే ఎక్కువ

హైదరాబాద్, మే 11, రోజు రోజుకి పెరిగిపోతున్న సైబర్ నేరాల్లో అధిక సంఖ్యలో చదువుకున్న వ్యక్తులే బాధితులుగా ఉంటున్నారు. తెలంగాణ వ్యాప్తంగా సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి వస్తున్న కాల్స్ ను బట్టి వారి క్వాలిఫికేషన్లను నమోదు చేశారు పోలీసులు. వీరిలో ఎక్కువ సంఖ్యలో గ్రాడ్యుయేట్లే బాధితులుగా ఉన్నట్లు తెలిసింది. చదువుకున్న వ్యక్తులను టార్గెట్ చేస్తున్న సైబర్ ముఠాలు యధేచ్ఛగా వారికి తెలియకుండానే వారి మొబైల్ ఫోన్లో నుండి డబ్బులు కాజేస్తున్నారు. గడచిన ఆరు నెలల వ్యవధి డేటాను పరిశీలిస్తే సైబర్ బారిన పడిన వారిలో సుమారు 38,000 మంది గ్రాడ్యుయేట్లు బాధితులుగా ఉన్నారు. వీరిలో నిరక్షరాశులు కేవలం 800 మంది మాత్రమే బాధితులుగా ఉన్నారు. నిరంతరం సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతున్న బాధితుల సంఖ్య ప్రతిరోజు పెరుగుతూనే ఉంది. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని సైబర్ కంట్రోల్ రూమ్ కు 1930 ద్వారా రోజుకు సుమారు 250 కాల్స్ వస్తున్నాయి.. వీరిలో ప్రైవేట్ ఉద్యోగులే అధిక సంఖ్యలో మోసపోతున్నారు. అన్ని తెలిసి కొన్ని చిన్న పొరపాట్ల వల్ల సంబంధంలేని లింకులు క్లిక్ చేస్తూ మోసపోతున్నారు. ఆరు నెలల వ్యవధిలో సుమారు 30 వేలకు పైగా ప్రైవేటు ఉద్యోగులు తెలంగాణలో సైబర్ నేరగాళ్ల బారినపడి తమ డబ్బులు పోగొట్టుకున్నారు. స్మార్ట్ ఫోన్లు వాడకం ఎక్కువగా ప్రైవేట్ ఉద్యోగులు యువతనే చేస్తుండటంతో వీరినే టార్గెట్ చేసుకున్న సైబర్ ముఠాలు యధేచ్ఛగా తమ టార్గెట్‌ను రీచ్ అవుతున్నారు. వృద్ధులు లేదా రైతులు తక్కువ సంఖ్యలో స్మార్ట్‌ఫోన్లను వాడుతారు కాబట్టి వారు సైబర్ నేరగాల చేతిలో తక్కువగా మోసపోతున్నారు. ఇక తెలంగాణ వ్యాప్తంగా ఎక్కువ సైబర్ మోసాలు జరుగుతున్న కమిషనరేట్లను పరిశీలిస్తే, మొదటి స్థానంలో ఉంది ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ఉన్న సైబరాబాద్ ప్రాంతం . ఇక్కడ లక్షలాది మంది ఐటీ ఉద్యోగులు పనిచేస్తుంటారు. సైబర్ మూసాలపై నిరంతర అవగాహన వీరికి ఉన్నప్పటికీ తెలిసి తెలియక చేస్తున్న చిన్న పొరపాటు వల్ల బాధ్యతులుగా మారిపోతున్నారు.



సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ నుండి వచ్చిన ఫిర్యాదుల సంఖ్య 30 వేలకు పైబడి ఉంది. రెండో స్థానంలో హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఉంది. హైదరాబాద్ కమిషనరేట్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న 24 వేల మంది సైబర్ నేరగాళ్ల బారిన పడ్డారు.

# ఆగమాగం చేసిన అకాల వర్షం

కరీంనగర్, మే 11 (న్యూస్ పల్స్)తడిచిన ధాన్యంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కోతకొచ్చిన పంట నెలకొరిగి దాన్యం గింజలు రాలిపోవడంతో రైతన్నలు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గాలివాన భీభత్సం సృష్టించింది. ఆకస్మాత్తుగా కురిసిన వర్షంతో వేలాది క్వింటాళ్ళ దాన్యం తడిసింది. కోతకు సిద్దంగా ఉన్న వరిపంట గాలివానకు నేలకొరిగి దాన్యం గింజలు రాలిపోయాయి. ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు 80శాతం వరికోతలు కాగ మిగిలిన 20 శాతం వరిపంట ఇంకా పొలాల్లోనే ఉంది. కోతకొచ్చిన పంట గాలివానకు నెలకొరికి అన్నధాతనకు కడగండ్లు మిగిల్చింది. ఇక చేతికి అందిన పంట విక్రయించడానికి దాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉండగా ఒక్కసారిగా కుండపోతగా కురిసిన వర్షానికి దాన్యం తడిసి వరదకు కొట్టుకుపోయింది. వరదలో కొట్టుకుపోయే దాన్యాన్ని కాపాడుకునేందుకు రైతన్నలు అష్టకష్టాలు పడ్డారు. తడిసి ముద్దైన దాన్యం చూసి రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. అకాల వర్షం వల్ల హుస్నాబాద్, హుజురాబాద్, పెద్దపల్లి, మంథని, చొప్పదండి, మానకొండూర్, వేములవాడ, సిరిసిల్ల, జగిత్యాల ప్రాంతాల్లో ఎక్కువ నష్టం జరిగింది. తడిసిన ధాన్యం కొనుగోలు చేయడంతోపాటు పంటనష్టపోయిన రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నధాలు కోరుతున్నారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తరుగులేకుండా కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. వర్షంతో తడిసిన దాన్యంపై రాష్ట్ర సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి కొనుగోలు కేంద్రాల్లో దన్యాన్ని తరలించడానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరామని తెలిపారు. పంటనష్టాన్ని అంచనావేసి అధికారులు వెంటనే నివేధిక ఇవ్వాలని ఆదేశించారు. మరో రెండు మూడు రోజులు వర్షాలు ఉండడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని దాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల కురిసిన వడగళ్ళ వానకు పంటనష్టపోయిన రైతులకు పరిహారం మంజూరు చేశామని ఎన్నికల కోడ్ తో రైతులకు పరిహారం అందలేదని త్వరలోనే పరిహారం అందజేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల వేరు...ప్రభుత్వ సహాయక కార్యక్రమాలు వేరని.. రైతుల విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందిస్తుందన్నారు. రైతులు ఆందోళన చెందకుండా జరిగిన నష్టంపై అధికారులకు వివరాలు అందజేయాలని కోరారు. గాలివానకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల చెట్లు, కరెంటు స్తంభాలు విరిగిపడ్డాయి. పలు గ్రామాలకు విద్యుత్ సప్లై నిలిచిపోయి అంధకారంగా మారాయి. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్లలో భారీ వర్షంతో పాటు గాలిదుమారాని తాటి చెట్టు మధ్యలోకి విరిగిపడింది. విరిగిన తాటి చెట్టు విద్యుత్ వైర్లపై పడడంతో స్తంభం గాలిలో వేళ్ళాడింది. ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో తృటిలో పెద్ద ప్రమాదం తిప్పింది. పవర్ సప్లై నిలిచిపోయి నంచర్లతోపాటు పలు గ్రామాలు అంధకారంగా మారాయి. ఈ సంఘటనను కొద్ది దూరంలో ఉన్న యువకులు తమ సెల్ ఫోన్ లో లైవ్ గా వీడియో చిత్రీకరించారు. గాలి వానకు తాటి చెట్టు మధ్యలో విరిగి కరెంట్ వైర్లపై పడి కరెంటు స్తంభం గాలిలో వేళ్ళాడే వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



ఖమ్మం,బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వర రావు గెలుపును కాంక్షిస్తూ ఖమ్మం నగరం త్రీ టౌన్ పరిధిలోని డివిజన్ లు, ఒన్ టౌన్ పరిధిలోని డివిజన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. 14 సంవత్సరాలు తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసి కేసీఆర్ తెలంగాణ ను సాధించారని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసిందన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో అన్ని సంక్షేమ పథకాలను ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, అసలు వారికి ఇచ్చే ఉద్దేశం లేదన్నారు. అధికారంలో వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా నేటి వరకు పెంచుతామన్న పెన్షన్ పెంచలేదన్నారు. రూ.500 కే గ్యాస్ అన్నారు.. అయ్యిందా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలకే దిక్కులేదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు అనేక మర్లు చెప్పా.. మీకు ఇష్టమైన సీరియల్ చూడాలంటే కరెంట్ రెప్పపాటున పోదు.. కానీ కాంగ్రెస్ వచ్చాకా మహిళలు ఇంట్లో చూడగలుగుతున్నారా చెప్పాలన్నారు. నగరంలో త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తొమ్మిదేళ్ళ క్రింద నగరంలో వాటర్ ట్యాంకర్ లు గల గల తిరిగేవి.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి త్రాగునీటి పై ప్రత్యేక ప్రణాళిక చేశామని చెప్పారు. గడచిన తొమ్మిది ఎండాకాలం లలో ఒక్క వేసవి లో కూడా త్రాగునీటి కొరత రాకుండా చూశామని, ఎన్నడూ వాటర్ ట్యాంకర్ లు నగరంలో సంచరించేవి కాదన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ అధికారం చేపట్టిన ఐదు నెలక్కునే త్రాగునీటి కి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మళ్ళీ ప్రతి రోజూ వాటర్ ట్యాంకర్ లు గల గల తిరుగుతా ఉన్నాయని వివరించారు. ఖమ్మం లో పారిశుద్యంలో నెంబర్ వన్, త్రాగునీటి పంపిణీలో నెంబర్ వన్, రోడ్లు, సైడ్ కాల్వల నిర్మాణంలో నెంబర్ వన్ ఇలా అనేక కార్యక్రమాల్లో ముందంజలో నిలిపిన అని అన్నారు. ఇదే త్రీ టౌన్ ప్రాంతంలో మురికి కూపంగా ఉన్న గొళ్లపాడు ఛానల్ ను రూ.70 కోట్ల తో అభివృద్ధి చేస్తే..

దానికి రూ.170 కోట్లు అని అసెంబ్లీ ఎన్నికల్లో అసత్య ప్రచారం చేసి ప్రజల్లో తప్పుడు సమాచారం పంపారు అని అన్నారు. అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పని ఇప్పుడు కాంగ్రెస్ ఎందుకు చేయలపోతుంది..? ఇది మీ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. ప్రజల పై ప్రేమ ఉంటే ఇలానే చేస్తారా.. ఇందుకేనా మిమ్మల్ని ప్రజలు నమ్మి ఓట్లు వేసింది.. ప్రజలకు కనీసం త్రాగునీరు కూడా ఇచ్చే దుస్థితి లేకపోవడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి స్థాయిని మరచి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని పంచ ఊడదీస్తా, లుంగీలో తొండలు వదులుతా, గుడ్లు పీకి గోలీలు ఆడుకుంటా అనే అనడం మీ స్థాయిని చెప్తుంది అన్నారు. ముఖ్యమంత్రి హోదా లో ఉన్నపుడు హుందాతనంగా ఉండాలి కానీ చిల్లర మాటలు మాట్లాడటంతో మీ మనస్తత్వం అర్థం అవుతుందన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించి వారు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యలు నెరవేరాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వర రావు ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వచ్చే ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఖమ్మం,ఓటుహక్కు వున్న ప్రతిఒక్కరు తమ ఓటుహక్కును ఈ నెల 13న వినియోగించుకోవాలని ఖమ్మం లోకసభ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే అన్నారు. నేడు ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి, శంకర నంద్ మిశ్రా లతో కలిసి స్వీప్ కార్యాచరణ లో భాగంగా ఓటరు చైతన్యం కొరకు ఐడిఓసి లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో చేపట్టిన బైక్ ర్యాలీని నూతన కలెక్టరేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. బైక్ ర్యాలీలో రిటర్నింగ్ అధికారి తో పాటు, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని, శ్రీ శ్రీ సర్కిల్, జెడ్పి సర్కిల్ గుండా ప్రధాన రహదారి వెంట కొనసాగి, పెవిలియన్ గ్రౌండ్ వద్ద ముగిసింది. దారిపొడవునా ప్రజాస్వామ్యం, ఓటు ప్రాముఖ్యత తెలుపుతూ సాగిన ర్యాలీలో జెడ్పి సెంటర్ వద్ద యువత దేశభక్తి గేయాలకు చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ర్యాలీ ముగింపు సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ వద్ద రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 13న పోలింగ్ విషయమై ప్రతి ఒక్కరిని చైతన్య పరచాలన్నారు. జిల్లాలో పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం, జనాభాలో 140 కోట్లతో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్న భారతదేశం అని అన్నారు. 96 కోట్ల ఓటర్లు ఉన్న భారతదేశంలో ఎన్నికలు ఎలా జరుగుతాయి అని ప్రపంచదేశాల చూపు మనపైనే ఉందన్నారు. ఎన్నికల్లో గెలిచిన వారు పాలకులుగా శాసనాలు చేస్తారని, ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తాయని, ఓటు వేయకుంటే మనం ప్రశ్నించే హక్కును కోల్పోతామని ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లా చైతన్యవంతమైన జిల్లా అని, 5 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఓట్ల పండుగలో ప్రతిఒక్కరు తమ ఓటు వేయాలని ఆయన అన్నారు.

# తాలిబన్ దేశాన్ని ముంచెత్తిన వరదలు..

## ఒక్కరోజులోనే 200 మంది మృతి..!



తాలిబన్ పాలిత దేశమైన ఆఫ్ఘనిస్థాన్ ను ఆకస్మిక వరదలు ( ముంచెత్తాయి. ఉత్తర ఆఫ్ఘనిస్థాన్‌లో తాజాగా కురిసిన వర్షాలకు వరద పోటెత్తింది. దీంతో చాలా ప్రాంతాలు నీట మునిగాయి. వరదల కారణంగా భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఉత్తర ఆఫ్ఘనిస్థాన్‌లో వరదల కారణంగా ఒక్కరోజులోనే కనీసం 200 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తాలిబన్ అధికారులు ప్రకటించారు. అనేక ఇళ్లు వరదలు కొట్టుకుపోయాయి. సుమారు 100 మందికిపైగా ప్రజలు గాయపడినట్లు చెప్పారు. బాగ్లాన్ ప్రావిన్స్ లోని ఐదు జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైనట్లు చెప్పారు. పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతైనట్లు పేర్కొన్నారు. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు 100 మంది మరణించిన విషయం తెలిసిందే. ఆ విషాదం నుంచి కోలుకోకముందే మరోసారి వరదలు ఆఫ్ఘాన్‌ను ముంచెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా ప్రాంతాలను వరద చుట్టుముట్టింది. దీంతో ప్రజలు ఎటూ వెళ్లలేక ఇళ్లలోనే చిక్కుకుపోయిన పరిస్థితి. రంగంలోకి దిగిన అధికారులు వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టారు. భారీ వర్షాలకు రాజధాని కాబూల్‌కు ఉత్తర ఆఫ్ఘనిస్థాన్‌ను కలిపే ప్రధాన రహదారిని సైతం మూసివేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ వర్షాలకు దాదాపు రెండు వేల ఇళ్లు, మసీదులు, పాఠశాలలు దెబ్బతిన్నట్లు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా.

# ఖమ్మంలో లోకల్, నాన్ లోకల్ మంటలు

ఖమ్మం, మే 11)తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాలు ఉండగా.. అందులో ఖమ్మానిది ప్రత్యేకం. ఈ ప్రాంతం ఆంధ్రాకు సరిహద్దుగా ఉంటుంది ఎక్కువగా ఇతర జిల్లాల నుంచి వలస వచ్చి స్థిరపడిన వారు ఎక్కువగా ఈ ప్రాంతంలో ఉన్నారు. ఈ పార్లమెంటు స్థానంలో ఇప్పటివరకు గెలిచిన ఎంపీలలో చాలామంది స్థానికేతరులే. ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి తరపునుంచి సిట్టింగ్ ఎంపీ నామా నాగేశ్వరరావు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వియ్యంకుడు రామసహాయం రఘురామిరెడ్డి బరిలో ఉన్నారు. భారతీయ జనతా పార్టీ నుంచి తాండ్ర వినోద్ రావు రంగంలో ఉన్నారు.. ముగ్గురు బలమైన అభ్యర్థులే కావడంతో ఖమ్మం పార్లమెంటు స్థానాల్లో పోటీ రసవత్తరంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఓడిపోవడంతో.. ఆ పార్టీ తరపు నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న నామా నాగేశ్వరరావు కు ఈసారి అంత వేవ్ కనిపించడం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గత ఎన్నికల్లో ఆయన భారత రాష్ట్ర సమితి నుంచి పోటీ చేసినప్పుడు ఖమ్మం జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ప్రజల నుంచి సానుకూల స్పందన వ్యక్తమైంది. అయితే ఈసారి ఆ స్థాయి స్పందన లభించడం లేదు. పైగా భారత రాష్ట్ర సమితి క్యాడర్ చెల్లాచెదురైపోయింది. ఈ జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో 9 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచారు. భద్రాచలంలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి గెలిచినప్పటికీ.. ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఖమ్మం పార్లమెంటు పరిధిలో భద్రాచలం, ఇల్లందు, పినపాక మినహా.. మిగతా ఏడు నియోజకవర్గాలైన ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, అశ్వరావుపేట, సత్తుపల్లి, కొత్తగూడెం వస్తాయి.. అయితే ఇప్పుడు ఈ నియోజకవర్గాలలో కాంగ్రెస్, బిజెపి మధ్య పోటీ ఉన్నట్టు కనిపిస్తోంది. భారత రాష్ట్ర సమితి ఆశించినత స్థాయిలో ప్రచారం చేయకపోవడం.. కెసిఆర్ లాంటి నాయకుడు ప్రచారం చేసినప్పటికీ కిందిస్థాయి నాయకులు కదలకపోవడంతో ఒక రకమైన స్తబ్దత నెలకొందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇక కాంగ్రెస్ పార్టీ నుంచి రఘురామిరెడ్డి తరపున పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రచారం సాగిస్తున్నారు. ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కూడా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రఘురామిరెడ్డి పెద్ద కుమారుడు హీరో వెంకటేష్ కుమార్తెను ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ వెంకటేష్ ఇటీవల ప్రచారం చేశారు. వెంకటేష్ పెద్ద కుమార్తె ఆశ్రిత కూడా ప్రచారంలో పాల్గొన్నది. అయితే ఆమె మాట్లాడిన మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. "మా మామగారు ఏది టేకప్ చేసినా కష్టపడి పూర్తి చేస్తారు .. మీ ప్రాబ్లమ్స్ మొత్తం ఢిల్లీ దాకా తీసుకెళ్తారు. అది నా హామీ. మా మామకు మీరు సపోర్ట్ చేయండి" అంటూ ఆశ్రిత మాట్లాడింది. దీనిపట్ల నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. " మీ మామకు ఖమ్మం జిల్లాతో ఎటువంటి సంబంధం ఉంది? యూరప్ లో వ్లాగ్స్.. కట్ చేస్తే ఇక్కడికి.. మీకేంటి వెయ్యి ఎకరాలు ఉంది.. ఎన్నికలప్పుడు వచ్చి ఇలానే మాట్లాడతారు.. తర్వాత ఎవరూ అందుబాటులో ఉండరు.. మీ మామ నాన్ లోకల్.. మేము ఎందుకు వేయాలి ఓటు" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఇక ఇదే సమయంలో "భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ లోకల్.. పాల్వంచకు చెందిన వ్యక్తి.. మేము ఆయనకే ఓటు వేసి గెలిపిస్తామని" కొంతమంది నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే ఎన్నికల్లో ఇదే ఫలితం వ్యక్తమవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.. ఖమ్మంలో పోటీ కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ మధ్యే ఉందని.. ఈసారి గేమ్ చేంజర్ లాంటి రిజల్ట్ వస్తుందని చెబుతున్నారు.

## ఈటెలకు వీరశైవ లింగాయత్‌ల మద్దతు

హైదరాబాద్,మే11: మల్కాజిగిరి నియోజకవర్గంలో వీరశైవలింగాయత్‌లు తమ మద్దతును బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు ప్రకటించారు. ఈ మేరకు వీరశైవలింగాయత్ సమాజం అధ్యక్షుడు ఆలూరే ఈశ్వర ప్రసాద్ మల్కాజిగిరిలోని తన నివాసంలో వీరశైవలింగాయత్‌లతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా

ఆయన మాట్లాడుతూ.. అనుభవజ్ఞులు, ప్రజల మనిషి, సమస్యల పరిష్కారంలో అనుభవం కలిగిన ఈటల రాజేందర్‌కు తమ సమాజం పూర్తి మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో సుమారుగా మూడు వేల కుటుంబాలు ఉంటాయని, ఈ మూడువేల కుటుంబాలు సైతం బీజేపీకి పూర్తి మద్దతుగా తెలుపుతామని అన్నారు.



# ఆల్బమ్ తో ఊపు తెచ్చిన ఆటగాడు!



సినిమా వాళ్లకు-క్రికెటర్ల మధ్య ఉన్న అవినాభావ సంబంధం ఈనాటిది కాదు. కొన్ని దశాబ్దాలుగా ఆ రెండు రంగాల మధ్య ఎంతో గొప్ప బాండింగ్ కొనసాగుతుంది. ఇండియా క్రికెటర్లను పక్కనబెడితే విదేశీ క్రికెటర్లకు బాలీవుడ్ మధ్య మంచి కూడా మంచి సత్సంబంధాలున్నాయి. అందులోనూ వెస్టిండీస్‌కు బాలీవుడ్ తారలకు మంచి సాన్నిహిత్యం ఉంది. ఐపీఎల్ కాణంగా ఆ బాండింగ్ మరింత బలపడింది. ఇప్పటికే వెస్టిండీస్ మాజీ ప్లేయర్ డ్వేన్ బ్రావోకి బాలీవుడ్‌తో రిలేషన్ షిప్ మెయింటెన్ చేస్తుంటాడు. గతంలో ఇండియన్ మ్యూజిక్ లవర్స్‌ను దృష్టిలో పెట్టుకొని ఓ మ్యూజిక్ ఆల్బమ్ కూడా చేశాడు. అవకాశం వస్తే నటుడిగా బాలీవుడ్ లో మ్యాకప్ వేసుకోవడానికి కూడా రెడీగా ఉన్నాడు. ఇక పాటలు పాడటం అంటే బ్రావోకి ఎంతో ఇష్టం. అందులో మంచి అనుభవం కూడా ఉంది. అందుకే బాలీవుడ్ పిలిచి మరీ ఆల్బమ్ ఛాన్స్ ఇచ్చింది. అలాగే క్రిస్ గేల్ కూడా తనదైన మార్క్ పెర్ఫార్మెన్స్ తో అలచిరించాడు. ఈ నేపథ్యంలో తాజాగా బ్రావో బాటలో మరో క్రికెటర్ ముందుకొచ్చాడు. ఇండియన్స్‌ను దృష్టిలో పెట్టుకొని ఓ మ్యూజిక్ ఆల్బమ్ చేసాడు ఆండ్రూ రస్సెల్. ఇందులో అవికాగోర్ అలియాస్ చిన్నారి పెళ్లికూతురు కూబా బాగైంది. ఇద్దరు కలసి ఈ ఆల్బమ్ చేసారు. 'లడికి తూ కమాల్' అనే ఆల్బమ్ ఇది. తాజాగా దీనికి సంబంధించిన వీడియో రిలీజ్ అయింది. ఇందులో రస్సెల్ లుంగీ డాన్సుతో అదరగొట్టాడు. అవికా నీలిరంగు చీరలో అంతే అందంగా అలరించింది. ఇద్దరు ఆడిపాడుతుంటే కిర్రాళ్లలో ఊపు మొదలైంది. ఇద్దరి ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకున్నారు. రస్సెల్ మేకోవర్ స్టైలిష్ గా ఉంది. అందుకు భిన్నంగా అవికా సంప్రదాయ చీరకట్టులో ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. అభిమానులు ఇద్దరి పెర్ఫార్మెన్స్ ని ఉద్దేశించి ఆసక్తికర కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. రస్సెల్ మంచి సింగర్ కూడా. 'డంకీ' సినిమాలోని ఓ పాటని పాడి షారుక్ ఖాన్ లో సైతం ఉత్సాహం నింపిన సంగతి తెలిసిందే.

## సీఎస్కే ఓడితే ఏంటి? ధోనీనే ముఖ్యం- సెహ్వాగ్

గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో ఎనిమిదో స్థానంలో ఎంఎస్ ధోనీ బ్యాటింగ్‌కు రావడంపై చర్చ అనవసరమని మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు. అహ్మదాబాద్ వేదికగా గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 35 పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూసిన విషయం తెలిసిందే. ఈ ఓటమితో పాయింట్ల పట్టికలో తమ స్థానంపై ప్రభావం చూపనప్పటికీ సీఎస్కే నెట్ రన్ రేటును తగ్గించుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లకు 231 పరుగులు చేసింది. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్ (104; 55 బంతుల్లో, 9ఠీ4, 6ఠీ6), సాయి సుదర్శన్ (103; 51 బంతుల్లో, 5ఠీ4, 7ఠీ6) శతకాలతో విరుచుకుపడ్డారు. అనంతరం ఛేదనకు దిగిన సీఎస్కే 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 196 పరుగులు చేసింది. డారిల్ మిచెల్ (63; 34 బంతుల్లో, 7ఠీ4, 3ఠీ6), మొయిన్ అలీ (56; 36 బంతుల్లో, 4ఠీ4, 4ఠీ6) అర్ధశతకాలతో పోరాడారు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో మోహిత్ శర్మ (3/31) మూడు, రషీద్ ఖాన్ (2/38) రెండు వికెట్లతో సత్తాచాటారు. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ధోనీ (26×; 11 బంతుల్లో, 1ఠీ4, 3ఠీ6) సిక్సర్లతో అలరించి ఓటమి అంతరాన్ని తగ్గించాడు. కాగా, సీఎస్కే ఓటమి గురించి మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు.




# కన్నప్పకు కల్కీ నాలుగు రోజులేనా!

మంచు విష్ణు హీరోగా పాన్ ఇండియాలో 'కన్నప్ప' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. న్యూజిలాండ్ షూటింగ్ ముగించుకుని అక్కడ నుంచి హైదరాబాద్ కి ఇటీవలే షిఫ్ట్ అయింది. అటుపై హైదరాబాద్ – రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన ప్రత్యేకమైన సెట్లో కొన్ని రోజుల పాటు షూటింగ్ జరిగింది. అనంతరం కొంత గ్యాప్ తర్వాత యధావిధిగా మళ్లీ అక్కడే షూట్ మొదలైంది. ఇందులో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కూడా కీలక పాత్ర పోషిస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన కూడా సెట్స్ కి వెళ్లడం మొదలైంది. ప్రత్యేకంగా వేసిన




సెట్లో ప్రభాస్ పై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. ఇందులో ప్రభాస్ నందీశ్వరుడి పాత్రలో కనిపిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఆ పాత్రలో ప్రభాస్ ఆహార్యం అదిరిపోయిందని చూసిన వారు చెబుతున్నారు. నాలుగు రోజుల పాటు ఈ షూట్ కొనసాగనుందిట. ఇందులో కేవలం ప్రభాస్ పై మాత్రమే ఈ నాలుగు రోజులు షూట్ చేస్తారని తెలుస్తోంది. ముందుగా ఆయన పై షూట్ పూర్తి చేసి పంపిస్తే తర్వాత నెమ్మదిగా మిగతా నటీనటులపై చిత్రీకరణ జరుపుకొచ్చన్నది ప్లాన్ గా తెలుస్తోంది. ప్రభాస్ ఎంట్రీ ఈ సినిమాకి పెద్ద అస్సెట్ గా చెప్పొచ్చు. పాన్ ఇండియాలో ఫేమస్ అయిన డార్లింగ్..విష్ణు సినిమాలో నటిస్తున్నాడంటే క్రేజ్ మామూలుగా ఉండదు. ప్రభాస్ బ్రాండ్ తోనే బోలెడంత బిజినెస్ జరుగుతుంది. గతంలో వచ్చిన 'భక్త కన్నప్ప' లో నందీశ్వరుడి పాత్ర ఉండదు. కేవలం శివుడికి .. కన్నప్పకి మధ్య సీన్స్ మాత్రమే ఉంటాయి. ఈ సినిమాలో నందీశ్వరుడి పాత్రను డిజైన్ చేశారు. అది ప్రభాస్ కోసమే సృష్టించారా? అన్నది అభిమానుల వెర్షన్. ఇతర కీలకమైన పాత్రలలో అక్షయ్ కుమార్ .. మోహన్ లాల్ .. శివరాజ్ కుమార్ .. మోహన్ బాబు తదితరులు పోషిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని మోహన్ బాబు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. మోహన్ బాబు పై ఉన్న అభిమానంతో ప్రభాస్ పారితోషికం తీసుకోకుండా నటిస్తున్నాడని ప్రచారం లో ఉంది. మోహన్ బాబు చెక్ పంపిచినా ..డార్లింగ్ అభిమానంతో రిజెక్ట్ చేసినట్లు వార్తలొచ్చాయి.




## ఈ శరీర భాగాలకు నూనెతో మసాజ్ చేస్తే రోగాలకు గుడ్ బై చెప్పినట్టే!!

మన శరీరం ఆరోగ్యంగా ఉండడం కోసం మనం ఎన్నో చేస్తూ ఉంటాం. శరీర ఆరోగ్యంగా ఉండాలంటే క్రమబద్ధమైన జీవనశైలి ఎంతో అవసరం. ప్రతీరోజూ వ్యాయామం, మంచి పౌష్టిక ఆహారం తప్పనిసరిగా అవసరం. అంతేకాదు శరీరానికి కావలసిన పోషకాలను కూడా అందించడం ఎంతో అవసరం. ఒక్కొక్కసారి ఆ పోషకాలు నూనెలలో కూడా ఉంటాయనే విషయాన్ని ప్రతి ఒక్కరు



గమనించాలి. మనం తీసుకునే ఆహారంలో ప్రతిరోజు కొంత నూనె కూడా ఉండాలి అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలి. నూనెలలో ఆలివ్ ఆయిల్ చాలా మంచిది మన ఆహారం వండుకోవడానికి ఆలివ్ ఆయిల్ ఉపయోగిస్తే అది ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆలివ్ ఆయిల్ కొనుగోలు చేసి ఉపయోగించలేని వారు మీ బడ్జెట్లో దొరికే రైస్ బ్రాన్ ఆయిల్ కూడా కొనుగోలు చేసి వాడుకోవచ్చు. ఇది కూడా మనకు ఆరోగ్యాన్నిస్తుంది. ఆహారంలో భాగంగా ఆయిల్ చేర్చుకోవడమే కాకుండా మన శరీరం పైన కూడా అనేక భాగాలలో నూనె రాస్తే అద్భుతమైన రిజల్ట్స్ ఉంటుంది. మన శరీరం ఆరోగ్యంగా ఉండడం కోసం నాలుగు భాగాలకు నూనె రాయడం చాలా అవసరం అని తెలుసుకోవాలి. తలకు నూనె రాయడం వల్ల మెదడు చల్లబడి మనసు ప్రశాంతంగా ఉంటుంది. తలకు నూనె రాయడం వల్ల జుట్టు కూడా ఆరోగ్యంగా ఉంటుంది. శరీరానికి నూనెతో మసాజ్ చేయడం వల్ల సంతోషకరమైన హార్మోన్లు ఉత్పత్తి అవుతాయి. శరీరంలో బ్లడ్ సర్క్యులేషన్ బాగా జరుగుతుంది. శరీరం హైడ్రేటెడ్ గా ఉంటుంది. తొందరగా పొడి బారదు. ఇక పడుకునే ముందు మోకాళ్ళ పైన నూనె రాస్తే కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం లభిస్తుంది. చేతులకు నూనె రాయడం వలన చేతులు పొడిబారకుండా సాఫ్ట్ గా ఉంటాయి. గోళ్ళపై నూనె రాయడం వల్ల గోళ్ళు పొడిబారవు .. అవి సాఫ్ట గా, తేమగా ఉండటమే కాకుండా గోళ్ళు ఆరోగ్యంగా ఉంటాయి. కాబట్టి అప్పుడప్పుడు శరీరంలోని ఈ భాగాలకు నూనె రాయడం మర్చిపోకండి. ఇలా నూనె రాయడం వల్ల అనేక రకాల రోగాల నుంచి కూడా మీకు ఉపశమనం లభిస్తుంది.

## మన శరీరంలో అత్యంత మురికిగా ఉండే భాగమిదే.. ఈ శరీరభాగాలలోనూ శుభ్రత అవసరం

ప్రతిరోజు మనం శుభ్రంగా స్నానం చేస్తాం. అయితే మనం స్నానం చేయడం వల్ల మన శరీరంలోని అన్ని భాగాలు శుభ్రంగా మారాయని ఫీలవుతాం. ఫ్రెష్ గా ఉన్నామని సంబరం పడిపోతాం.. కానీ మనం ఎంత శుభ్రంగా స్నానం చేసిన, శరీరంలోని కొన్ని భాగాల మీద పూర్తిగా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తాం. దీంతో అక్కడ మురికి చేరుకుని వేల బ్యాక్టీరియాలకు కారణమవుతుంది. స్నానం చేసేటప్పుడు ప్రతి ఒక్కరు మరిచిపోయే ఆ శరీర భాగాలు ఏమిటి? మన శరీరంలో ఏ భాగం అత్యంత మురికిగా ఉంటుంది? అనేది ఇప్పుడు తెలుసుకుందాం. చాలామంది శరీరంలోని నాభి భాగాన్ని స్నానం చేసేటప్పుడు శుభ్రం చేసుకోరు. మన శరీరంలోని అత్యంత మురికిగా ఉండే ప్రదేశం



నాభి అని చెబుతున్నారు దీనిపైన అధ్యయనం చేసిన వారు. మన బొడ్డులో బ్యాక్టీరియా కుప్పలు తెప్పలుగా నివసిస్తాయి అని చెబుతున్నారు. ఒక అధ్యయనం ప్రకారం మన బొడ్డు 2368 బ్యాక్టీరియాలకు నిలయంగా గుర్తించినట్టు చెబుతున్నారు. ఇక ఈ బ్యాక్టీరియాలో 1458 కొత్త జాతులు ఉన్నాయని కూడా చెబుతున్నారు. సహజంగా నాభి భాగం లోతుగా ఉండటం వల్ల దీనిని బాగా శుభ్రం చేయలేరని ఫలితంగా నాభి భాగంలో మురికి పేరుకుపోతుందని చెబుతున్నారు. ఇక నాభి తరువాత బాగా మురికిగా ఉండే శరీర భాగాలు కూడా ఉన్నాయి. మానవ శరీరంలో నోరు ఎక్కువ బ్యాక్టీరియా ఉండే శరీర భాగం . మన నోరు 600 కంటే ఎక్కువ రకాల బ్యాక్టీరియాలకు స్థానంగా ఉంటుంది.

# వెంకీ హిట్టు కాంబో.. పక్కా అనుకున్న టైమ్ లోనే..

విక్టరీ వెంకటేష్ ఈ ఏడాది సైంధవ్ మూవీతో ప్రేక్షకుల ముందుకి వచ్చారు. అయితే ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులని మెప్పించలేదు. 2025 సంక్రాంతికి మాత్రం పక్కా బ్లాక్ బస్టర్ కొట్టే ప్లానింగ్ తో వెంకటేష్ రాబోతున్నారని తెలుస్తోంది. సూపర్ హిట్ సినిమాలతో స్టార్ కమర్షియల్ డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడితో వెంకీ రెడీ అవుతున్నాడు. గత ఏడాది భగవంత్ కేసరి మూవీతో బాలయ్యకి అనిల్ రావిపూడి సూపర్ హిట్ ఇచ్చారు. నెక్స్ట్ అనిల్ రావిపూడి విక్టరీ వెంకటేష్ తో హ్యాట్రిక్ హిట్ కొట్టడానికి సిద్ధం అవుతున్నాడు. వీరిద్దరి కాంబినేషన్ లో ఎఫ్2, ఎఫ్3 సినిమాలు ప్రేక్షకుల ముందుకొచ్చాయి. అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్ లుగా ఆ మూవీస్ రిలీజ్ అయ్యి ఫ్యామిలీ ఆడియన్స్ ని మెప్పించాయి. ఆ రెండు కూడా దిల్ రాజు నిర్మాణంలోనే తెరకెక్కడం విశేషం. అనిల్ రావిపూడి దిల్ రాజు బ్యానర్ లోనే ఆరో సినిమాగా వెంకటేష్ మూవీ చేయబోతున్నారు. ఈ సినిమాకి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందించబోతున్నారు. ఈ మధ్యకాలంలో వరుస సినిమాలతో భీమ్స్ మ్యూజిక్ డైరెక్టర్ గా టాప్ లోకి వచ్చారు. మాస్ ట్యూన్స్ తో భీమ్స్ ఇప్పటికే ఆడియన్స్ కి బలంగా చేరువ అయ్యారు. ఇప్పుడు అనిల్ రావిపూడితో జతకట్టే ఛాన్స్ భీమ్స్ సొంతం చేసుకున్నారు. ఈ సారి అనిల్ రావిపూడి వెంకీమామ కోసం ఎక్స్ ట్రార్డినరీ ట్రైయాంగిల్ క్రైమ్ ఎంటర్టైనర్ కథని ఎంచుకున్నారు. ఎక్స్ పోలీస్ ఆఫీసర్ గా వెంకటేష్ ఈ చిత్రంలో కనిపిస్తారంట. అలాగే ఎక్స్ గర్ల్ ఫ్రెండ్, అందమైన భార్య మధ్యలో నడిచే ఎంటర్టైన్మెంట్ తో ఈ మూవీ కథాంశం ఉండబోతోందని అనిల్ రావిపూడి కన్ఫర్మ్ చేశారు. అనిల్ రావిపూడి నుంచి ఆడియన్స్ ఎక్స్ పెక్ట్ చేసే కామెడీ ఎంటర్టైన్మెంట్ ఈ మూవీలో పుష్కలంగా ఉండబోతోందని తెలుస్తోంది. ంశ్రీబనీ ఖీవజీట – కన్నప్పకు కల్కి నాలుగు రోజులేనా! జూన్ నెలలో ఈ మూవీ ఓపెనింగ్ ఉంటుందంట. అప్పటి నుంచే రెగ్యులర్ షూటింగ్ కూడా స్టార్ట్ అవుతుందని తెలుస్తోంది. ఆరు నెలల్లో ఈ మూవీ షూటింగ్ పూర్తి చేసి 2025 సంక్రాంతికి రిలీజ్ చేయడానికి చిత్ర యూనిట్ ప్లానింగ్ చేసుకుంటుంది. దిల్ రాజు బ్యానర్ లో చాలా ప్రాజెక్ట్స్ ప్రస్తుతం రన్నింగ్ లో ఉన్నాయి. వాటిలో ఇదొక్కటే జెట్ స్పీడ్ లో ఫినిష్ అయ్యే అవకాశం ఉంది. అనిల్ రావిపూడి చెప్పిన టైంకి మూవీ పూర్తి చేసి రిలీజ్ చేస్తాడనే అభిప్రాయం ఉంది

## ఢిల్లీ క్యాపిటల్స్‌కు బిగ్ షాక్.. కెప్టెన్ రిషభ్ పంత్‌పై నిషేధం!

ఐపీఎల్ 2024 సీజన్ నేపథ్యంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు?కు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్‌పై ఐపీఎల్ నిర్వాహకులు ఓ మ్యాచ్ నిషేధం విధించారు. లీగ్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఈ చర్యలు తీసుకున్నారు. దాంతో అతను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో ఢిల్లీ క్యాపిటల్స్ ఆడబోయి తదుపరి మ్యాచ్‌కు దూరమయ్యాడు. ఆదివారం జరగనున్న ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను మరో ప్లేయర్ నడిపించనున్నాడు. ఈ సీజన్‌లో పదే పదే స్లో ఓవర్ రేట్‌కు కారణమైన రిషభ్ పంత్.. చివరకు ఓ మ్యాచ్ నిషేధాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. గత మంగళవారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లోనూ ఆ జట్టు స్లో ఓవర్ రేట్‌కు కారణమైంది. దాంతో ఐపీఎల్ నిర్వాహకులు రిషభ్ పంత్‌పై ఓ మ్యాచ్ నిషేధం విధిస్తున్నట్లు శనివారం ఓ ప్రకటనను విడుదల చేశారు. 'ఐపీఎల్ రూల్స్‌ను అతిక్రమించిన ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషభ్ పంత్‌పై జరిమానా విధించడంతో పాటు ఓ మ్యాచ్ ఆడకుండా నిషేధం విధించాం. రాజస్థాన్ రాయల్స్‌తో గత మంగళవారం(మే 7) జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత సమయంలో ఓవర్లను పూర్తి చేయలేకపోయింది. ఈ సీజన్‌లో ఆ జట్టు స్లో ఓవర్ రేట్‌కు గురవ్వడం ఇది మూడో సారి. దాంతో అతని మ్యాచ్ ఫీజులో రూ. 30 లక్షలు కోత విధించడంతో పాటు ఓ మ్యాచ్ ఆడకుండా నిషేధం విధించాం. జట్టులోని మిగతా ఆటగాళ్లతో పాటు ఇంప్యాక్ట్ ప్లేయర్‌కు కూడా రూ. 12 లక్షలు లేదా మ్యాచ్ ఫీజులోని 50 శాతం ఏది తక్కువైతే దాన్ని జరిమానగా విధించాం. మ్యాచ్ రిఫరీ తీసుకున్న ఈ నిర్ణయంపై ఢిల్లీ క్యాపిటల్స్ అప్పీల్ చేయగా.. బీసీసీఐ అంబుడ్స్‌మన్ సమీక్షించి మ్యాచ్ రిఫరీ నిర్ణయాన్ని సమర్థించారు.'అని ఐపీఎల్ నిర్వాహకులు తమ ప్రకటనలో పేర్కొన్నారు. ఐపీఎల్ 2024 ప్లే ఆఫ్స్ రసవత్తరంగా మారి పరిస్థితుల్లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్ రిషభ్ పంత్ దూరమవ్వడం.. ఆ జట్టుపై తీవ్ర ప్రభావం చూపనుంది. బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్‌గా రిషభ్ పంత్‌ను భర్తీ చేసే ఆటగాడు ఆ జట్టులో ఎవరూ లేరు. ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ 12 మ్యాచ్‌ల్లో 6 విజయాలు సాధించి పాయింట్స్ టేబుల్‌లో ఐదో స్థానంలో నిలిచింది.



## వీరోజిపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ఇంటింటా ప్రచారం కార్యక్రమం....





**పెద్ద శంకరంపేట్ (శ్రీ ప్రస్థానం న్యూస్) :-** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండలం వీరోజిపల్లి గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారంలో భాగంగా ప్రచారాన్ని నిర్వహించి బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని గౌరవ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ వైస్ ఎంపీపీ రమేష్ గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ మన్నె కృష్ణ చిట్టే బోయిన సాయిలు ఏంబరి భూమయ్య కుమ్మరి సాయిలు తుకారం సిరుగా పురం సాయిలు గ్రామ యువకులు శివకుమార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గంభీరావుపేట్ మండల శాఖ,కాంగ్రెస్ పార్టీ. బైకురాలి







**రాజన్న సిరిసిల్ల జిల్లా న్యూస్ శ్రీ ప్రస్థానం, న్యూస్.ప్రతినిధి, మే 11** గంభీరావుపేట్, మండలం శాఖ. వెలిశాల రాజేందర్ రావుకు మద్దతుగా, భీముని మల్లారెడ్డిపెట్ నుండి,బైకురాలు స్టార్ట్ చేసి. కాంగ్రెస్ పార్టీ మండలంలోని ప్రతి ఒక్క విలేజ్ కి, బైక్ ర్యాలీ దార, ప్రచారం చేయడం జరిగింది. ఉదయం నుండి. సాయంకాలం వరకు. గంభీరావుపేట్, మండలంలోని ప్రతి ఒక్క విలేజ్ లో బైకురాలు తీయడం జరిగింది, బైకురాలిలో భాగంగా. మండలంలోని,ప్రతి ఒక్క కార్యకర్తలు, విలేజ్ కార్యకర్తలు బైకురాల్లో పాల్గొనడం జరిగింది, గాంధీ బాబు ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు తిరుపతి. మండల అధ్యక్షులు అమిత్. జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, విలేజ్ కార్యవర్గ సభ్యులు, వెలిశాలరాజేందర్ గారికి, మద్దతుగా, ప్రచారం నిర్వహించడం జరిగింది, జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్





# తండలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కెసిఆర్ దే




**-స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా మా కోసం పట్టించుకున్న నాధుడే లేకుండే**
**-బిఆర్ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు డా.కరాటే రాజు నాయక్**

**నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్):-** నర్సాపూర్ పట్టణంలోని కంజర్ల ఫంక్షన్ హాలులో బిఆర్ఎస్ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు కరాటే రాజు నాయక్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనీ లంబాడీ వాసులను మనుషులుగా చూసిన నాయకుడు ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం కెసిఆర్ అని అన్నారు. నర్సాపూర్, మెదక్, సంగారెడ్డిలలో గిరిజన తండాలు అత్యధికంగా ఉన్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గిరిజన తండాల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి ఓటు వేస్తామని చాలా తాండలలో ఏకపక్షంగా తీర్మానాలు చేశారని ఆయన తెలిపారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీగా చేసిన ఘనత కేసీఆర్ దేనని, గిరిజన తండాలను అభివృద్ధి చేసి, సిసి రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, వితంతువులకు, వృద్ధులకు పెన్షన్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. సేవాలాల్ సేన, గిరిజన విద్యార్థి సంఘం, ఓయూ విద్యార్థి సంఘం, వివిధ గిరిజన సంఘాలు బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపినందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గిరిజన తండాల్లో కెసిఆర్ కు బ్రహ్మరథం పడుతున్నారని, తెలంగాణ పోరాటంలో 14 మంది లంబాడి బిడ్డలు ఆత్మహర్పణ చేశారని అన్నారు. రాష్ట్రంలో గిరిజనులకు ఆరు శాతం ఉన్న రిజర్వేషన్లను 10 శాతానికి పెంచింది మాజీ సీఎం కేసీఆర్ తెలియజేశారు. రాష్ట్రంలో టీఎస్ ఐపాస్ ఏర్పాటు చేసి గిరిజన బిడ్డలను పారిశ్రామికవేత్తలను తయారు చేశారు. జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కెసిఆర్ బలపరిచిన వెంకట్రామిరెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం పటేల్, నర్సాపూర్ జెడ్పిటిసి బాబ్యానాయక్, తదితరులు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# సొంతూరులో ఓటేద్దాం..చలో చలో

**ఓటేసేందుకు బయలుదేరిన నగరవాసులు**
**విజయవాడ హైవేపై వాహనాల రద్దీ**
**భారీగా ధరలు పెంచేసిన ప్రైవేట్ ట్రావెలర్స్**
**విజయవాడ బస్సుల కోసం కిటకిటలాడి బస్టాండ్లు**






హైదరాబాద్,మే11: హైదరాబాద్‌లో వివిధ ఉద్యోగాలు, ఉపాధి కోసం వచ్చి స్థిరపడ్డవారు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంతూళ్లకు బయలుదేరారు. శనివారం నుంచి మూడు రోజులు సెలవులు కావడంతో సొంతూళ్లకు వెళ్లారు. దీంతో విజయవాడ హైవే వాహనాలతో రద్దీగా మారింది. మే 13న పోలింగ్ కావడం, వరుసగా మూడు రోజులు సెలవులకారణంగా ప్రజలంతా సొంతూళ్ల బాట పట్టారు. వీకెండ్‌తో పాటు సోమవారం పోలింగ్ నేపథ్యంలో తెలుగు ప్రజలు పల్లెలకు వెళ్లేందుకు పెద్ద సంఖ్యలో బస్టాండ్లకు చేరుకుంటున్నారు. ఏపీలో ఓట్ల పండుగ మొదలు కానుంది. ఎన్నికల వేళ అక్కడ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్‌లో స్థిరపడిన ఓటర్లు భారీగా తరలివెళ్తున్నారు. ఉద్యోగ, ఉపాధి కోసం ఇక్కడ ఉండి ఐదేళ్లకోసారి తమకు ఇష్టమైన నాయకున్ని ఎన్నుకునేందుకు ఉత్సాహంగా సొంతూళ్లకు కదులుతున్నారు. ఈ క్రమంలో చాలామంది ఓటర్లు ప్రత్యేక బస్సులు, రైళ్లలో ఊర్లకు చేరుకుంటుండగా.. ఇంకొందరు తమ సొంత వాహనాల్లోనే స్వస్థలాలకు బయలుదేరారు. దీంతో హైదరాబాద్ – విజయవాడ హైవేపై రద్దీ నెలకొంది. వారాంతం, వరుస సెలవులు, పోలింగ్ కు ఇంకా రెండు రోజులే టైం ఉండడంతో శనివారం వేకువజాము నుంచే జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జాం నెలకొంది. ఈ వాహనాలు విజయవాడ మీదుగా రాజమహేంద్రవరం, విశాఖ వైపు తరలివెళ్తున్నాయి. జాతీయ రహదారిపై రద్దీ నేపథ్యంలో నెమ్మదిగా కదులుతున్నాయి. మరోవైపు, హైదరాబాద్ శివారు హయత్ నగర్ నుంచి అబ్దుల్లాపూర్ మెంట్ వరకూ ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతోంది. అటు, చౌటుప్పల్, పంతంగి టోల్ ఎ÷–లాజాల వద్ద కూడా పెద్ద సంఖ్యలో వాహనాలు బారులు తీరాయి. ఇప్పటికే అనేక మంది వెళ్లిపోగా.. మరికొందరు ఉదయం నుంచి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఎంజీబీఎస్ వద్ద సొంతూళ్లకు ఓటు హక్కు వినియోగించుకోవడానికి వెళ్తున్న వారితో బస్టాండ్ కిక్కిరిసి పోయింది. అయితే ఆర్టీసీ సరిపడా బస్సులు ఏర్పాటు చేయకపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట, మహబూబ్ నగర్, ఖమ్మం, కోదాడ మార్గాల్లో సరిపడా బస్సులు లేక ప్రయాణికుల ఇక్కట్లకు గురయ్యారు. నగరంలోని అన్ని బస్ స్టేషన్ల వద్ద ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంది. ఎంజీబీఎస్, జేబీఎస్, మియాపూర్, కేపీహెచ్‌బీ, కూకట్ పల్లి బస్టాండ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. వరసగా మూడు రోజుల సెలవులు, ఓటు వినియోగం నేపథ్యంలో నగర వాసులు సొంతుళ్ల బాటపట్టారు. స్పెషల్ బస్సులు టైంకి రాకపోవడంతో ప్రయాణికులు గంటలకొద్దీ పడిగాపులుకాస్తున్న పరిస్థితి కనిపించింది. మరోవైపు ప్రైవేట్ ట్రావెల్స్‌లో చార్జీల మోత మోగుతోంది. ప్రైవేట్ ట్రావెల్స్ రద్దీని తమకు అనుకూలంగా మార్చుకుంటూ.. క్యాష్ చేసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి ఏపీ, బెంగళూరు వెళ్లే వారికి అదనపు చార్జీలతో బాదుతున్నారు. దాదాపు 50శాతం టికెట్ రేట్లను ప్రైవేట్ ట్రావెల్స్ పెంచేశాయి. ఏసీ స్లీపర్ క్లాస్ బస్సులపై రూ.3 వేల వరకు చార్జీలను ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు పెంచేశారు. ఎన్నికల నేపథ్యంలో ఏపీలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆ రాష్ట్ర ఓటర్లు స్వస్థలాలకు తరలి వెళ్తున్నారు. ఉద్యోగ, ఉపాధి రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడిన వారంతా అక్కడికి బయల్దేరడంతో రోడ్లన్నీ రద్దీగా మారాయి.

## కాంగ్రెస్ గెలిస్తే ..బాంబులు పేలే ప్రమాదం వుంది

సంగారెడ్డి,సంగారెడ్డి జిల్లా పటాన్చెరు బిజెపి శ్రేణుల ర్యాలీ ర్యాలీకి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ హాజరయ్యారు. రాజా సింగ్ మాట్లాడుతూ ఏ విధంగా దుబ్బాక ప్రజలు గెలిపించి అసెంబ్లీ పంపారోపటాన్ చేరు ప్రజలు ఓటేసి పార్లమెంట్ కు పంపుతారని నమ్మకం వుంది. దేశ రక్షణ, ధర్మ రక్షణ కొరకు ఓటు వేసి పార్లమెంట్ పంపుతారు. హమారే బడే సాలేకు డర్ హోగా ఈ రోజు భారత్ లో ఎలాంటి ప్రధాని కావాలి. ఇక్కడ కాంగ్రెస్ గెలిచి దేశంలో కాంగ్రెస్ గెలిస్తే దేశమంతటా బాంబుల ధమాకా మోగుతుంది. పాకిస్తాన్ తో పంగ తీసుకుంటే అతని దగ్గర అణుబాంబులు వుంటే. మన దగ్గర లేవా అణు బాంబులు లేవా. చాలా చోట్ల మసీదుల్లో సమావేశాల్లో చర్చ జరుగుతుంది.. కాంగ్రెస్ ఓటు వెయ్యాలని. ముస్లిం లతో ఒక్కటే అడుగుతున్న ఎం తక్కువ చేశాం కాంగ్రెస్ వస్తే మళ్ళీ అయోధ్యలో మళ్ళీ బాబ్రీ పేరుతో తాళం వేస్తారు. హిందువుల సంఖ్య 8% శాతం తగ్గింది . ముస్లిం ల సంఖ్య 43% కు పెరిగింది. రోహంగ్యలు దాగి వున్నారు. ఎవరు ఎది చేసిన మూడో సారి మోడీని ప్రధాన మంత్రి కావడాన్ని ఎవరు ఆపలేరు. దేశంలో కొంతమంది నపుంసక నేతలు మోడీని తిడుతున్నారు.

# పేదోళ్ల ముద్దుల బిడ్డ చింత ల కనక రేడ్డి అమర్ హై !!!

**అన్నదాత,చింతల కనకా రెడ్డి జోహార్లు !!**




**శ్రీ ప్రస్థానం మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే కనకా రెడ్డి 5 వర్ధంతి సందర్భంగా సీ ఎల్. యాదగిరి కనకా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీ ఎల్. యాదగిరి మాట్లాడుతూ కులాలకు , మతాలకు , అతీతనీగా ప్రతి ఒక్కరిని మామ ,అన్నా ,బావ, అత్తయ్య ,వదిన,అక్కా ,చేల్లే అని పలుకరించే ప్రజల మనిషి అని ,ఎంతో మంది పేద పిల్లలను డిగ్రీ వరకు చదవినీచి,ఎవరైనా పేదవాళ్ళు చనిపోతే చావుకు డబ్బులు ఇవ్వడం ,ఆరోగ్యం బాగలేదని ,వచ్చిన వారికి వైద్యం చేయించడనీ, పేద అమ్మాయిల పెళ్లిళ్లకు సహాయం చేయడనీ, ఆపద ఉందని తేలిస్తే నేను ఉన్నాను అని దైర్యనీ ఇచ్చే కీ"శే "చింతల కనకా రెడ్డి 5 వ వర్ధంతి సందర్బంగా అంబేద్కర్ యువజన సంఘండఅణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి నాయకులు నివాళులు అర్పించారు. పేదోళ్ల ముద్దుల బిడ్డ చింత ల కనక రేడ్డి అమర్ హై !!! అన్నదాత,చింతల కనకా రెడ్డి జోహార్లు !!× ఈ కార్యక్రమనీలో సి.యల్.యాదగిరి, జి.రాజయ్య, సి.యల్.క్రిష్ణ,టి.యాదలయ్య,కూర్మఇలయ్య,నరసింహా ముదిరాజ్ అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి. రైల్వే బాలరాజ్, కే.పీ.చందర్,మూర్తి, కే.శ్రీనివాస్, డి.ఆనంద్, సురేష్,రవి,దాస్,ఎల్లమయ్య, పాల్గోన్నారు.

## మేడ్చల్ జిల్లా బిజెపి సెక్రెటరీ చింతల మాణిక్య రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ..



శ్రీ ప్రస్థానం మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మల్కాజ్గిరి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు కోసం అల్వాల్ సర్కిల్లోని 133 134 135 డివిజన్లోనీ అల్వాల్ మచ్చ బొల్లారం వెంకటాపురం ప్రాంతాల్లో బిజెపి నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. మేడ్చల్ జిల్లా బిజెపి సెక్రెటరీ చింతల మాణిక్య రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అజయ్ రెడ్డి, కార్తీక్ గౌడ్ రవికిరణ్ వినయ్ శ్రీనివాస్ ఉదయ్ విజయ్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## జగదంబ తండాలో గాంధీ బాబు గారి ఆధ్వర్యంలో చేరికలు



.శ్రీ ప్రస్థానం,న్యూస్,ప్రతినిధి, ప్రతినిధి,న్యూస్ మే 11,గంభీరావుపేట మండలం జగదంబ తండా కాంగ్రెస్ పార్టీ సమావేశం కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది, గాంధీ బాబు ఆధ్వర్యంలో, జగదంబ తండాలో మహిళా కార్యకర్తలు గౌరవ సభ్యులు కాంగ్రెస్ చేరడం జరిగింది కాంగ్రెస్ పార్టీలోకి గాంధీ బాబు గారు గౌరవంగా ఆహ్వానించడం జరిగింది. మోహన్ నాయక్ ఆధ్వర్యంలో జగదాంబ తండాలోని. వాసులు వెలిశాల రాజేందర్ రావ్ ఎంపీ అభ్యర్థికి, మద్దతుగా, ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## కోడూరు రవీందర్ గారి ఆధ్వర్యంలో ముస్తఫా నగరంలో చేరికలు



గంభీరావుపేట్ మండల్ శ్రీ ప్రస్థానం. ప్రతినిధి. మే 11. రాజన్న సిరిసిల్ల జిల్లా న్యూస్ గంభీరవుపేట్ మండల్ ముస్తఫానగర్ లో ప్రచారంలో పాల్గొన్న టెస్కేబ్ చెర్మాన్ శ్రీ కొండూరు రవిందర్ రావు గారుమండల కార్యకర్తలు,గౌరవ సభ్యులు, ఎంపీ వినోద్ కుమార్, గారికి మద్దతుగా ప్రచార కార్యక్రమంలో మద్దతుగా నిలవడం జరిగింది, టిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు చేసుకోవడం జరిగింది మహిళలు గౌరవ సభ్యులు తదితరులు చేరడం జరిగింది,రవీందర్ రావు గారు ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. టిఆర్ఎస్ మద్దతుగా, ప్రచారంలో కార్యకర్తలు గౌరవ సభ్యులు పాల్గొనడం జరిగింది

## మాజీ ఎమ్మెల్యే కనకా రెడ్డి 5 వ వర్ధంతి నిర్వహించిన కుటుంబ సభ్యులు..

శ్రీ ప్రస్థానం మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : అల్వాల్ లో మాజీ ఎమ్మెల్యే కనకారెడ్డి 5వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే కనకారెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. కార్పొరేటర్ శాంతి నివాసంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొని మాజీ ఎమ్మెల్యే కనకారెడ్డి చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దివంగత ఎమ్మెల్యే కనక రెడ్డి చేసిన సేవలను కొనియాడారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJETHA PRINTERS,H. NO: 46/801BHUDHAWARPETA, KURNOOL DIST,-518001, ANDHRA PRADESH, INDIA . PUBLISHED AT. H.NO 43/217A, NR PETA, KURNOOL DIST, ANDHRA PRADESH, INDIA. EDITOR PERUMALLA CHENNAKESHAVULU RNI NO: APTEL 2020/80757